విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, మే 2023

వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీని తక్షణమే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : లైంగిక వేధింపులకు గురైన మహిళా రెజ్లర్లు కు దేశమంతా కూడా అండగా నిలవాలని వేధింపులకు పాల్పడిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ ను తక్షణమే అరెస్టు చేయాలని సీపీఐ అనంతపురం జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. ఆ పార్టీ నాయకులుతో కలిసి గురువారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలు దేశ వ్యాప్తంగా దుమారం రేపాయని అయినా పోలీసులు మాత్రం బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ రెజ్లర్లు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు నోటీసులు కూడా జారీ చేసిందని భారత ప్రధాన న్యాయమూర్తి లతో కూడిన ధర్మాసనం రెజ్లర్లు చేసిన ఆరోపణలు తీవ్రమైనవ ని పేర్కొంటూ ఢిల్లీ పోలీసులు మరియు ఢిల్లీ ప్రభుత్వం. నుండి ప్రతిస్పందన కూడా కోరిందన్నారు. లైంగిక వేధింపులపై వీడియో రికార్డింగ్‌లు ఉన్నా, మహిళలు వేధింపులకు గురయ్యారన్నా ఆధారాలు ఉన్నా ఎందుకు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయలేదని పోలీసులను సుప్రీంకోర్టు కూడా ప్రశ్నించింది అన్నారు. అంతర్జాతీయ క్రీడా వేదికలపై త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి దేశ గౌరవాన్ని పెంచిన మల్ల యోధులకు అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘం, భారతీయ మహిళ జాతీయ సమైక్య, అఖిల భారత సంస్కృత సాంస్కృతిక సంఘటన్,ఆల్ ఇండియా అగ్రగామి మహిళా సంఘటన్ రోడ్ ఎక్కిన రెజ్లర్లకు సంఘీభావ ప్రకటించాయన్నారు. అంతే కాకుండా రైతు వ్యతిరేక చట్టాలపై పోరాటం సాగించిన సంయుక్త కిసాన్ మోర్చా కూడా బాసటగా నిలిచింద న్నారు. స్త్రీనీ దేవతగా భావించే భారతీయ సంస్కృతికి తీరని అప్రతిష్ట వాటిల్లినప్ప టికీ మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గర్హనీయమన్నారు. కామన్వెల్త్ పోటీల్లో పథకాలను సాధించిన క్రీడాకారులు న్యాయం కోసం వీధిలోకి పోరాటం చేయడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించాలని వేధింపులకు పాల్పడిన ఎంపి ని తక్షణమే అరెస్టు చేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, నాగరాజు, రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షులు రామాంజనేయులు,ఉరవకొండతాలూకాకార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, రమేష్, రైతు సంఘం నాయకులునాగరాజు, పార్టీ సీనియర్, నాయకులు మల్లేష్ పాల్గొన్నారు.

జిల్లా పరిధిలో రహదారులు రోల్ మోడల్‌గా ఉండాలి

విశాలాంధ్ర - అనంతపురం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : జిల్లాలో రహదారులను రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా నిలపాలని జిల్లా కలెక్టర్ గౌతమి అధికారులను అదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో గురువారం రహదారుల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్ల నిర్మాణాలతో పాటూ ప్రధాన కూడళ్ల ఏర్పాటు చేసే అవకాశం ఉన్న ప్రదేశాల్లో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. ఒక శాఖకు సంబంధించిన రోడ్లపై మరో శాఖ వారు తవ్వకాలు చేపట్టినప్పుడు త్వరితగతిన మరమ్మతులు చేయాలన్నారు. ఆర్ అండ్ బి ఎస్.ఈ ఓబుల్ రెడ్డి, జాతీయ రహదారుల అథారిటీ అధికారులు, పాల్గొన్నారు.

డ్రాయింగ్‌తో విద్యార్థుల్లో ఏకాగ్రత

విశాలాంధ్ర - రాప్తాడు : విద్యార్థి దశ నుండి విద్యార్థులు డ్రాయింగ్ (రేఖా చిత్రాలు) గీయడం నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని లైబ్రేరి యన్ వీరనారాయణరెడ్డి తెలిపారు. రాప్తాడు గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం కథలు చెప్పించడంతోపాటు డ్రాయింగ్ నేర్పించారు.లైబ్రేరియన్ వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ రామా యణం, మహా భారతం, భాగవతం చిన్న చిన్న కథలు విశేషాలతో కూడిన పుస్తకాలు చదవడం ద్వారా పుస్తక పరిజ్ఞానం, సమాజం పట్ల అవగాహన పెంచుకోవచ్చునన్నారు. లైబ్రరీ సహాయకులు ముత్యాలమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహుని దర్శించుకున్న ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - ఉరవకొండ : అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిలంలో వెలిసిన లక్ష్మీనరసింహుని గురువారం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు,ఆలయ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం శివరాంరెడ్డిని వారు ఘనంగా సన్మానించారు.నూతన రథం నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేట్ వివరాలను తీసుకువచ్చినట్లైతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని శివరాం రెడ్డి ఆలయ ఈవో విజయ్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, నాయకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భూమి పూజ బూటకపు నాటకం

విశాలాంధ్ర - లేపాక్షి : ఇచ్చిన హామీలపై ఎక్కడ ప్రజలు నిలదీస్తారని భయంతో నాగేపల్లి కొత్తపల్లి గ్రామాలకు రోడ్డు వేస్తున్నట్టు పెద్ద పెద్ద పెక్సీలు కట్టి వైసీపీ నాయకులు భూమి పూజ చేయడం ఒక బూటకపు నాటకమని బిజెపి నాయకులు మండిపడ్డారు. ఈ రోడ్డుకు కేటాయించిన నాలుగు కోట్ల రూపాయలు నిధులు మళ్లించడం పై ప్రభుత్వంపై చార్జి సీటు వేయడం జరుగుతుందని నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్ పేర్కొన్నారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, మండల ఉపాధ్యక్షులు అరవింద్, నాగరాజు, నాగభూషణ, వినయ్, నాగరాజ్, ఓబుళాపురం శంకర్, సత్యం పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్‌లో నిరుపేదలకు భోజన వసతి

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ కార్యాలయంలో 5రూపాయలకే 81వరోజులుగా ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ వద్ద నిరుపేదలకు మంచి రుచికరమైన పరిశుభ్రత గల భోజనం ఏర్పాటుచేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యనిర్వహకకార్యదర్శి సవితమ్మ, త్రివేంద్ర నాయుడు, మావుటూరు గోపాల్, మారుతి, వాసుదేవ రెడ్డి, శివశంకర్ యాదవ్, మద్దిలేటి, మోహన్,రాము, వెంకటేష్, నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కొట్టాలపల్లి వద్ద స్కార్పియో బోల్తా

విశాలాంధ్ర - విడపనకల్లు : మండలం కొట్టాలపల్లి వద్ద 42వ జాతీయ రహదారిలో టైర్ పంచర్ కావడంతో స్కార్పియో బోల్తా పడిన ప్రమాదం చోటుచేసుకుంది. బళ్లారికి చెందిన 9 మంది వజ్రకరూరులో జరుగు వివాహానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బళ్ళారికి చెందిన 5 మంది మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని ప్రథమ చికిత్స కోసం విడపనకల్లు పీహెచ్సీకి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర - డి. హీరేహాళ్ : మండలం గోడిసిలపల్లి గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సిపి కార్యకర్త ఓంకార్ గురువారం మధ్యాహ్నం 3గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. వైస్సార్సీపీ కుటుంబ సభ్యుడు ఓంకార్ మంచి వ్యక్తి అందరితో కలిసి పోయే మనస్తత్వమని, వీరు లేరని లోటు తీరని లోటు ఈ అకాల మరణానికి చింతిస్తూ అయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకొంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి మండల సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, వైసిపి నాయకులు తెలియజేశారు.

వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఎన్‌పీకుంట : స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిని శాంతమ్మ పేర్కొన్నారు. గురువారం గ్రంథాలయాధికారిణి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచామని ఆమె ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థులు పాఠకులు ఉదయం 8 గంటల నుంచి గ్రంథాలయంలో కి వచ్చి వారికి అవసరమయ్యే పుస్తకాలను చదువుకోవడానికి అందుబాటులో ఉంచుతామని వివరించారు. వేసవి శిక్షణ శిబిరాలనుజూన్ 11వ తేదీ వరకు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

తాగునీటి సమస్య రాకుండా చూడండి

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బంది కి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి సూచించారు. గురువారం స్థానిక ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సమీక్షా నిర్వహించారు. నీరు సరఫరా కు కలుగుతున్న ఆటంకాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వైస్సార్సీపీ నాయకులు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని సూచించారు. నిర్లక్ష్యం తగదన్నారు.అదే విదంగా జలజీవన్ మిషన్, పిఎబిఆర్ శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం, నింబగల్లు ఎస్ఎస్ ట్యాంక్ తదితర ప్రాజెక్టుల పనితీరు పై చర్చించారు.ఇదే సమయంలో నీటి పంపింగ్ లో జరుగుతున్న అంతరాయనికి విద్యుత్ సమస్య ప్రధాన కారణమని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు. ప్రధానంగా పీఎబిఆర్ నుంచి నీరు పంపింగ్ చేసే సమయంలో తరుచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని చెప్పారు.ఉరవకొండ, కూడేరు విద్యుత్ ఏఈల నిర్లక్ష్యం పైనా ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన తాను జిల్లా విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానన్నారు. అయితే విద్యుత్ సమస్య తో పాటు మీరు కూడా శక్తి వంచన లేకుండా పని చేయాలని కోరారు.నీరు సక్రమంగా రావడం లేదు అని ప్రజల నుంచి పిర్యాదు రాకుండా చూసుకోవాలన్నారు.మీ లోపాలు ఏవైనా ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని విశ్వేశ్వరరెడ్డి సూచించారు. ప్రజలకు నీటి సరఫరాలో రోజుల తరబడి ఆలస్యం కాకుండా చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా శాఖ అధికారులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలపై సమీక్ష

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వీరబ్బాయి సమక్షంలో గురువారం కార్యాలయ సమావేశ భవనంలో మాతా శిశు మరణాల మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్లూరు, నాగసముద్రం, చుక్కలూరు తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగిన మాతృ మరణాల మీద మరియు అనంతపురం పట్టణ ఆరోగ్య కేంద్రం, బ్రహ్మసముద్రం మండలం లో జరిగిన రెండు శిశు మరణాల మీద సంబంధిత వైద్యాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో వారు సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరబ్బాయి మాట్లాడుతూ వైద్యాధికారులు గర్భవతులకు, బాలింతలకు అందించు సేవలో100% అందిస్తే మాతా శిశు మరణాలు సంభవించవని అన్నారు. డిఐఒ డా. యుగంధర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో బాలింతల దగ్గర ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు వారి ఇంటిదగ్గర సమయాన్ని వెచ్చించి వారి ఆరోగ్య సమస్యలు గుర్తించేందుకు కృషి చేయాలి అన్నారు. సమస్య లను గుర్తించిన వెంటనే వైద్యాధికారి దృష్టికి తెచ్చి తగు చికిత్సలు ఎప్పటికప్పుడు అందిస్తే మాతా శిశు మరణాలు జరగవని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత, డాక్టర్ యుగంధర్, గైనకాలజీ డాక్టర్ పార్వతి, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు బస్తాలు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు వ్యవసాయ సహకార సంఘం సొసైటీ నందు పాల్తూరు వివిధ గ్రామాల రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడటంతో రైతులు ఆందోళన చేశారు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య, సహకార సంఘం సొసైటీ చైర్మన్ బి శ్రీరాములు కలిసి గురువారం పాల్తూరు లోని ఎరువుల గోడౌన్ తనిఖీ చేసి సొసైటీ నందు 24ఎంటీఎస్ యూరియా ఎరువు అందుబాటులో ఉందని, అదేవిధంగా రైతు భరోసా కేంద్రాల్లో కాంప్లెక్స్ ఎరువులు వది బయో మెట్రిక్ టన్నులు ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువు లు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు తెలియజేశారు. సొసైటీ ద్వారా ఎరువులు కావాల్సిన రైతులకు సొసైటీ ఇన్చార్జి సీఈఓ ఎర్రి స్వామి, ఈపాస్ మిషన్ ద్వారా రైతులు వేలిముద్రలు వేయించుకొని ఎరువుల అమ్మకాలు వెంటనే చేపట్టాలని సూచించారు. మండల ంలోని రైతులు ఎరువులకు ఎలాంటి ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి అన్నయ్య రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య ఆర్బికే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ యొక్క స్థలాన్ని కాపాడండి

విశాలాంధ్ర - ఉరవకొండ : ఈనెల 15వ తేదీన ఉరవకొండ పట్టణంలో హరిజన హాస్టల్ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించడం జరుగుతోందని, ఈ సమావేశానికి నియోజకవర్గంలోని హరిజనులు దళిత సంఘాల నాయకులు తప్పకుండా హాజరు కావాలని సంఘం సభ్యులు తెలిపారు. గురువారం ఉరవ కొండలో వారు విలేకరులతో మాట్లాడుతూ హరిజన హాస్టల్ యొక్క స్థలాన్ని కాపాడుకోవడం వెబ్ ల్యాండ్‌లో దళితుల యొక్క పేరుసుచేర్చుట కొరకు మూడు మండలాల నుంచి కమిటీని ఏర్పాటు చేయుటకు సంఘ సభ్యులు నిర్ణయించడం జరిగింది. ఉరవకొండ పట్టణం మరియు ఉరవకొండ మండల గ్రామీణప్రాంత ప్రజలు వజ్రకరూరు, విడపనకల్లు మండలాల నుంచి భారీగా తరలి రావాలని కరపత్రాలు పంపిణీ చేసి పిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరిజన హాస్టల్ సంఘం సభ్యులు ఎం.ఎర్రిస్వామిసార్, మాజీ సిడిపీ ఓ.రామాంజనమ్మ, పాల్తూర ఆనంద్ రాజు, నింబగల్లు మీనుగ గోపాల్, లత్తవరం చంద్రశేఖర్, జగదీష్ సర్పంచ్, సుభాష్, నేరమెట్ల ఎల్లన్న, గోవిందు వెంకటేశులు, రాజేషు చికల గురుకి ఓబులేసు, ఉరవకొండ వర ప్రసాదు, మధు ప్రసాదు, కోనాపురం ఎర్రిస్వామి, రాకెట్ల ఆనందు, శ్రీరాములు తట్లకల్లు ఇబ్రాయిల్, పాల్తూరు చౌడుకి గంగన్న, పెద్ద ముస్తూరు రామకృష్ణ, మోపిడి వన్నూరు స్వామి, పల్లి బి. రమేష్ ,రాంపురం, ఏర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చేనేత రిజర్వేషన్ చట్టం అమలు అయ్యేలా చర్యలు చేపడతాం

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా చేనేత కార్మికుల జీవనోపాధి అగమ్య గోచరంగా మారడంతో, సీపీఐ, సీపీఎం ఆధ్వర్యం లో అనుబంధ సంస్థలైన ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికు లకు చేనేత పరిశ్రమను కాపాడుకోవడంలో తగిన అవగాహన కల్పించడంలో విజయవంతమయ్యారు.పలు పోరాటాలు చేసి ప్రభుత్వ అధికారుల నుండి స్పందన రావడం జరిగింది. ధర్మవరం పట్టణంలో పవర్లూమ్స్ మగ్గాలు దాదాపు 500కు పైగా ఉండడంతో, చేనేత కార్మికులు నేసిన చీరకు గిట్టుబాటు ధర లేకపోవడం, ఆత్మహత్యలు ఆకలి చావులు నిత్యం ఎదురవుతున్నాయి. పవర్ లూమ్స్ అధికారులు గురువారం నాడు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో తిప్పే నాయక్ ఆధ్వర్యంలో పవర్లూమ్స్ యాజమాన్యం వారికి, చేనేత కార్మిక సంఘం నాయకులకు అత్యవసర సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల సమస్యలను సంఘం నాయకులు ఆర్డీవో దృష్టికి విశదంగా వివరించారు. ఆర్డీవో కూడా చేనేత పరిశ్రమను కాపాడుట మన అందరి విధి అని పలు మార్గదర్శకాలను తెలియజేశారు. సమావేశంలో ఆర్డీవో అధ్యక్షతన ఎన్ఫోర్స్మెంట్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ రాజారావు, ఎన్ఫోర్స్మెంట్ ఏడి అప్పాజీ, హ్యాండ్లూమ్ సత్యసాయి జిల్లా ఎడి రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ఫోర్స్మెంట్.. మహేశ్వర్‌రెడ్డి, జేఏఓ శంకర్ నాయక్ తదితరులు పాల్గొని, యాజమాన్యం తెలిపిన విషయాలు చేనేత కార్మిక సంఘం నాయకులు తెలిపిన విషయాలను విని ఆర్డిఓ తగిన మార్గదర్శక ఆదేశాలను తెలియజేశారు. ఎయిర్ ఫోర్స్ మెంట్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ రాజారావు మాట్లాడుతూ ఇకనుంచి పవర్లూమ్స్‌లో ప్యూర్ రకాలు నేస్తే తామే నేరుగా సీజ్ చేస్తామని తెలిపారు. ధర్మవరంలో ఇటీవల కాలంలో పవర్లూమ్స్ హ్యాండ్లూమ్ మధ్య సమస్యలు అధికమయ్యాయని, ఇదివరకే సమావేశాలు ఏర్పాటు చేసి పవర్లూమ్స్‌లో చేనేత 11రకాలు నేయరాదని చెప్పినా కూడా పవర్ లూమ్స్ యాజమాన్యం వారు నిర్లక్ష్యంగా ఉంటున్నారని, కొంత సమయం కూడా ఇచ్చిన వారి ప్రవర్తనలో మార్పు రాలేదని మండిపడ్డారు. ఇప్పటినుండి తాను రెండు నెలలైనా ఇక్కడే ఉండి ప్రతిరోజు పవర్ లొమ్స్‌లను విధిగా తనిఖీ చేస్తానని, ఎవరైతే ప్యూర్ టు ప్యూర్ నేస్తే వెంటనే సీట్ చేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ప్రస్తుతం నేడు చేనేత కార్మికుడు రోడ్డు పైకి వచ్చారంటే వారి ఆవేదన కడుపు మంటను మీరు అర్థం చేసుకోవాలని వారు సూచించారు. వారికి జీవనోపాధి లేకనే రోడ్డున పడ్డారు అన్న విషయాన్ని తమరు గుర్తు ఎరగా లని వారు తెలిపారు.అంతేకాకుండా ట్రాన్స్కో అధికారులను పిలిపించి పవర్ రూమ్స్‌కు ఉన్న విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని దాడులకు వెళితే తాళాలు వేసుకొని వెళతామన్నారు. చేనేత కార్మికుల యొక్క సమస్యలను కలెక్టర్ అరుణ్ బాబు దృష్టి కూడా తీసుకొని వెళ తానని, ధర్మారం పట్టణమే కాకుండా సత్యసాయి జిల్లాలో ఎక్కడ పవర్లూమ్స్‌కు రిజిస్ట్రేషన్ చేయవద్దని చేసిన వాటిని కూడా రద్దు చేయాలని చేనేత జోలి శాఖ జిల్లా ఏడి రమేష్‌కు ఎయిర్ఫోర్స్మెంట్ ఆర్‌డిడి ఆదేశించారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, రాష్ట్ర కార్యదర్శి పోలా రామాంజనేయులు మాట్లాడుతూ పవర్లూమ్స్ వారు నియమ నిబంధనల ప్రకారమే నడుచుకోవాలని చేనేత రకాలకు సంబంధించిన చీరలను ఎటువంటి పరిస్థితుల్లో నేరాదని తెలిపారు. పవర్ రూమ్స్ కు ప్రభుత్వ రాయితీ రుణాలు కూడా ఇస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే దేశంలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ రెండవ స్థానంలో ఉందని, నూటికి 20శాతం మంది చేనేత పరిశ్రమలు నమ్ముకున్నారని వారు తెలిపారు. తదుపరి బాబర్లూమ్స్ నాయకుడు పోలా వెంకట నారాయణ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న పవర్ లూమ్స్ యాజమాన్యతో సమావేశం కూడా వాళ్లలో మార్పు రాలేదని, అధికారులు చర్యలు తీసుకోవచ్చునని వారు తెలిపారు. కాకపోతే వేరే ప్రాంతాల నుండి పవర్లూమ్స్ చీరలను వాహనాలలో తీసుకొచ్చి విక్రయించడం వల్ల నేడు ధర్మవరంలో చేనేత కార్మికుల యొక్క జీవనాధారం ప్రశ్నార్థకమైందని వారు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పవర్లూమ్ చీరలను అరికడితే గాని ఈ సమస్య తీరదని వారు తెలిపారు. మొత్తం మీద చేనేత పరిశ్రమను కాపాడుకోవాలంటే ప్రతి చేనేత కార్మికుడు కార్మిక సంఘాలకు మద్దతు పలుకుతూ, అండగా ఉన్నప్పుడే, విజయం చేకూరుతుందని ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు జింక చలపతి, పోలా రామాంజనే యులు తెలిపారు.చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటనారాయణ, వెంకటస్వామి, మంజునాథ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రవేశానికి 2023-2024 విద్యా సంవత్సరంకు ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వెబ్సైట్ సెట్ హెచ్‌టిటిపిఎస్ ఏపిఎంఎస్ ఏపి జీఓవి.ఇన్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు75, ఓసి, బిసిలకు 150,ఆన్లైన్ ఆఖరి తేదీ25-05-2023 వరుకు పరీక్ష నిర్వహణ తేదీ 11-06-2023 10గంటలకు పరీక్ష ప్రారంభమునని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి. గంగాధర్ తెలియజేశారు.

విద్యార్థినికి తులాభారం

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : మండలంలోని గోనేహాల్ క్రాస్ వద్ద ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికు గురువారం తులాభారం చేశారు. కనేకల్ మండలం అంబాపురం గ్రామానికి చెందిన శివమ్మ తిప్పారెడ్డి దంపతుల కుమార్తె అఖిల గోనేహాళ్ క్రాస్ సాయిమారుతి ప్రైవేట్ పాఠశాలో పదవ తరగతి చదువుతూ 600 మార్కులు గాను 526 మార్కులు సాధించడంతో దీంతో ఆ బాలికకు నాణేలతో తులాభారం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచి మార్కులు సాధించిన అఖిలను రిటైర్డ్ ఎంఈఓ నారాయణరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సుధీర్ నాథ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హరి, జిలాన్,గపూర్,రజాక్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర - బెలుగుప్ప : ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భవతులు అనునిత్యం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి కార్తీక్ రెడ్డి ప్రియాంకలు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు పౌష్టికాహార లోపంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు గర్భం దాల్చిన మూడో నెల నుంచి పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా కోడిగుడ్లు పౌష్టికాహార పౌడరు అందిస్తున్నారని, కేంద్రానికి వచ్చి వడ్డించిన పౌష్టికాహారాన్ని తినాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, గర్భవతులు పాల్గొన్నారు.

ఏపీఎంగా ఆంజనేయులు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-బెలుగుప్ప: మండల పరిధిలో ఐకెపిలో పనిచేస్తున్న సిబ్బందితో సమన్వయం చేసుకోవడానికి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపిఎం) గా ఆంజనేయులు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపిఎం రామ్మోహన్ విడపనకల్ మండలానికి బదిలీ కావడంతో అక్కడ పని చేస్తున్న ఆంజనేయులు బెలుగుప్ప మండలానికి బదిలీ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులతో సమన్వయం చేసుకుంటూ వారి ఆర్థిక అభివృద్ధికి స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాతమ్మ, సి పిలు శ్రీనివాసులు, రమాప్రభ, నారాయణప్ప, రాధమ్మ పలువు సిబ్బంది పాల్గొన్నారు.

14న జీ సరిగమప - గ్రాండ్ ఫినాలే

విశాలాంధ్ర - అనంతపురం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : జీ తెలుగు పాపులర్? నాన్? ఫిక్షన్? షో సరిగమప గ్రాండ్ ఫినాలే ఈ నెల 14 న జరగనుందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు.ఈ సంగీత ప్రయాణంలో 14 వ సీజన్ గా ప్రారంభమైన సరిగమప ఛాంపియన్ షిప్ తుదిపోరుకు సిద్ధమైందన్నారు. ఆదివారం ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలేలో విజేతలెవరో తేలిపోనుందనీ,ఛాంపియన్స్ మధ్య జరుగుతున్న ఈ పోరులో టైటిల్ విన్నర్ ఎవరో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్?ని జీ తెలుగు ఛానల్లో తప్పకుండా చూడాలని కోరారు. జనవరి నుంచీ ప్రతి వారం తమ ప్రదర్శనలతో అలరిస్తున్న సరిగమప కంటెస్టెంట్స్ ఈ వారం మరిన్ని అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకు లను మెప్పించేందుకు సిద్ధమయ్యారన్నారు. తుదిపోరులో తలపడేందుకు సిద్ధమైన కంటెస్టెంట్స్, మెంటర్స్ ఎంట్రీతో ప్రారంభమయ్యే ఈ వారం ఎపిసోడ్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందనీ, ముఖ్య అతిథిగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ హాజరవుతారన్నారు. ఎనర్జిటిక్ యాంకర్‌గా ప్రదీప్ వ్యవహరిస్తారని, హీరో అల్లరినరేష్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఎన్‌పీకుంట : మండల పరిధిలోని ఎదురుదోన పంచాయతీ యాదలవండ్లపల్లి, ఎదురుదోన,దాసరిగాండ్లపల్లి, వట్టం వారి పల్లి గ్రామాలకు చెందిన కూలీలకు గురువారం బిజెపి సత్య సాయి జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్ రెడ్డి మజ్జి ప్యాకెట్లు అరటిపండ్లను పంపిణీ చేసి కూలీలతో కూలీలకు క్రమం తప్పకుండా కూలి వస్తుందా లేదా అని అడిగి వేసవి ఎండలు ఎక్కువగా ఉన్నందున కూలీలకు నీడ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఉపాధి పనులు చేసేందుకు గ్రామీణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొని పనులు చేస్తున్నారన్నారు. మారుమూల ప్రాంతాలలో ఉపాధి పనులను పరిశీలించటం జరిగింది.వీరితో పాటు మండల అధ్యక్షులు కాసెట్టీ రామోహన్,బిజేపీ సీనియర్ నాయకులు గురివిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి,చలపతి,బాబ్జాన్,చాంద్ బాషా,ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, మే 2023

జర్నలిస్ట్ అక్రిడేషన్ కమిటీ సభ్యుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర-కదిరి: శ్రీ సత్య సాయి జిల్లా కు మొట్టమొదటిగా జిల్లా జర్నలిస్ట్ అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ప్రభుత్వ జీవో నెం 48 ద్వారా నియమింపబడిన కదిరి సాక్షి టీవీ సీనియర్ రిపోర్టర్ రామంజులుకు కదిరి జర్నలిస్టుల అద్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. జిల్లాలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ వచ్చే విధంగా రామాంజులు చొరవ తీసుకొని ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేయాలని పలు జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. ఆత్మీయ సన్మాన సభలో జర్నలిస్టులతో పాటు సివిల్ సప్లయ్ డైరెక్టర్ జగన్, కదిరి వైస్ ఎంపీపీ ఆనంద్ నాయక్, కౌన్సిలర్ ఖాసీం వైఎస్ఆర్సిపి నాయకులు శంకర్, మైనార్టీ నాయకులు ఖలందర్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగేంద్ర విద్యార్థి సంఘం నాయకులు రాజేందర్, రాఘవేంద్ర బీజేపీ నాయకులు డీల్ ఆంజనేయులు , చంటి, గంగాధర్ బంజారా సంఘం నాయకులు శ్రీనివాస్ నాయక్, కరాటే మాస్టర్స్ షేక్షవలి, షాకీర్, మనోహర్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేస్తాం

విశాలాంధ్ర-పుట్టపర్తి : వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద జిల్లాలో రీసర్వే చేపట్టిన గ్రామాల్లో వచ్చే ఆదివారంలోపు స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు.గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు , భూ రక్ష పథకం, భూ హక్కు పత్రాలు, భూ రక్షా స్టోన్స్, గ్రౌండ్ టూ థింగ్ ప్రక్రియ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో సిసిఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పుట్టపర్తి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ టిఎస్. చేతన్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద జిల్లాలో 26 గ్రామాలకు సంబంధించి 27,146 స్టోన్స్ రావడం జరిగిందని, అందులో ఇప్పటివరకు 22,714 స్టోన్స్ పాతే ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని, మరో 4,432 స్టోన్స్ నాటాల్సి ఉందన్నారు. వచ్చే ఆదివారంలోపు రోజుకు 1,200 చొప్పున స్టోన్స్ నాటే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. బుధవారం రోజు 1,142 స్టోన్స్ నాటడం జరిగిందని తెలిపారు. భూ హక్కు పత్రాలకు సంబంధించి జిల్లాలోని 26 గ్రామాల్లో 6,620 భూ హక్కు పత్రాలు రాగా, అందులో 93 శాతం భూ హక్కు పత్రాలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, మిగిలిన భూ హక్కు పత్రాలు త్వరితగతిన పంపిణీ చేయడం పూర్తి చేస్తామన్నారు. రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామకృష్ణ,రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ షేక్షావలి, పాల్గొన్నారు.

యజ్ఞమును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సర్వతో ముఖాభివృద్ధి, శాంతి సౌభాగ్యం కొరకు ఈనెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు విజయవాడ పట్టణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అష్టోత్తర శత కుండాత్మక(108) చండీ, రుద్ర, రాజా శ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మి మహాయజ్ఞమును విజయవంతం చేయాలని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఈవో.వెంకటేశులు పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు దేవాదా య శాఖ రాష్ట్ర కమిషనర్ సత్యనారాయణ ఆధ్వర్యం లో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిప ల్ స్టేడియంలో ఆరు రోజులపాటు వివిధ భక్తి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ మహా యజ్ఞమును వీక్షించి విజయవంతం చేయాలని వారు కోరారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చేయూత

విశాలాంధ్ర - రొద్దం : సత్యసాయి జిల్లా పెనుగొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర్ నారాయణ గురువారం మండలంలో మృతుల కుటుంబాలను పరామర్శించ చేయుతనందించారు. వివరాలు మేరకు రొద్దం గ్రామానికి చెందిన పోలేపల్లి గంగాధర్ ఇదివరలో ప్రమాదం చెరువులో పడి మృతి చెందడం విధితమే. మృతుని ఇంటికి వెళ్లి భార్య పిల్లలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసి రూ. పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కంచి సముద్ర గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త కిష్టప్ప మృతి చెందారు. మృతునిఇంటికి వెళ్లి భార్య పిల్లలు పరామర్శించి వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని రూ.20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. శాపురం ఎంపీటీసీ అన్న రంగప్ప మృతదేహానికి పూలమాలు సమర్పించి నివాళులర్పించారు. గోనీమేకల పల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త డిష్ చంద్రశేఖర్ తల్లి రత్నమ్మ మృతదేహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఆయన వెంట స్వచ్ఛంద రాష్ట్ర డైరెక్టర్ బి నారాయణ రెడ్డి, చంద్రశేఖర్, కన్వీనర్ తిమ్మయ్య, జై మారుతి రెడ్డి, నగరురూనారాయణ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, బి నరసింహులు, డీలర్లు పెద్ద, ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహా యజ్ఞ గోడ పత్రికల విడుదల

విశాలాంధ్ర-కదిరి : దేవదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యములో మే 12వ తేది నుండి 17వరకు (6) రోజులు పాటు విజయవాడలో ఇందిరాగాంధి మునిసిపల్ స్టేడియం నందు నిర్వహించు అష్టోత్తర శత (108) కుండాత్మక చండి, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం కార్యమమునకు సంబందించిన ఆహ్వాన పత్రిక, గోడ పత్రికలను రెవిన్యూ డివిజనల్ అధికారి రాఘవేంద్ర శీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానములో అవిష్కరణ చేశారు.సదరు కార్యక్రమంలో ఆలయ సహాయకమీషనర్ పట్టెం గురు ప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ జెరిపిటి గోపాల క్రిష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ.ఎ. వి.నరసింహా చార్యులు, పాలకమండలి సభ్యుల పాల్గొన్నారు.

సాంకేతిక అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : సాంకేతిక అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని కెహెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోధన, బోధనేతర బృందము, విద్యార్థుల మధ్య జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి మోడీ సాంకేతిక ప్రాధాన్యత ఆన్లైన్ ద్వారా ప్రసంగించిన ఉపన్యాసాన్ని విద్యార్థులకు వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాబియా బేగం, చిట్టెమ్మ, శమీ ఉల్లా, పావని, భువనేశ్వరి, రామ్మోహన్ రెడ్డి, పుష్పావతి, గౌతమి, ఆనందు తోపాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రెన్యువల్స్ లో రైతులకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర-ఎన్పికుంట: మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో రుణాల రెన్యువల్స్ చేసే సమయంలో రైతులకు తిప్పలు తప్పడం లేదని గురువారం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది రుణం రుణం రెన్యువల్ చేసిన సమయంలో ఏ రైతు అయితే జామీను వేసి ఉంటాడో అదే రైతు వచ్చి తిరిగి జామీను వేస్తేనే రుణాలు రెన్యువల్ చేస్తామని బ్యాంక్ అధికారులు పేర్కొంటున్నట్లు ఆయన వివరించారు. గతంలో రుణం తీసుకున్న సమయంలో ఒక రైతు జామిన్ వేసి ఉంటాడో ఆ రైతు అందుబాటులో లేని సమయంలో వేరే రైతు జామిన్ వేస్తామని ముందుకు వచ్చిన బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం చేస్తుండడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదని ఆయన తెలిపారు. మరి కొంతమంది రైతులు గతంలో కలిసి ఉమ్మడిగా ఉంటారు ఆ తరువాత అని వారి కారణాలవల్ల వేరువేరుగా ఉన్న వారి జామీన్ వేయడానికి ముందుకు రాకపోవడం జరుగుతుందన్నారు. రెన్యువల్స్ టైంలో జామిను పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టకుండా రైతుల రుణాల అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తో పాటు రైతులు కోరుతున్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బుక్కపట్నం: సత్యసాయి జిల్లా కురబల ఆత్మీయ సమావేశం 13వ తేదీన జిల్లా కేంద్రంలోని సాయి ఆరామం నందు ఏర్పాటు చేయడం జరిగిందని, కావున జిల్లాలోని కురవ కులస్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సత్యసాయి జిల్లా కురవ సంఘం నాయకుడు సామకోటి ఆదినారాయణ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కురవ కులస్తులు మాట్లాడుతూ 13వ తేదీన రాజకీయ పార్టీలకు అతీతంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశంలో కురవల గుడికట్టు సంబరాల మహెూత్సవం, కురవ కులస్తుల అభివృద్ధి, గురించి చర్చించడం జరుగుతుందని, కావున జిల్లాలోని కురవ కులస్తులు, గురవ య్యలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మల్లికార్జున, సురేంద్ర బాబు, ఈశ్వరయ్య, రంగా, శ్రీరాములు, హరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని గ్రంథాలయ శాఖలో కొనసాగుతున్న

వేసవి శిక్షణ శిబిరంలో గురువారం 45 మంది విద్యార్థిని విద్యార్థులుహాజర య్యారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో పుస్తక పఠనం మరియు టేబుల్స్ చెప్పడం జరిగిందని, అలాగే నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశామని గ్రంధాలయశాఖ అధికారి రమేష్ నాయక్ తెలిపారు. అనంతరం మొన్న వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని పట్టణంలోని చౌడేశ్వరి కాలనీకి చెందిన నేత కార్మికుడు కెంపుల చంద్రమోహన్ భార్య కెంపుల వరలక్ష్మి కుమార్తె లావణ్య 579, మక్కా మసీద్ ఏరియా షేక్ నబి రసూల్ భార్య అస్మత్ కుమార్తె అస్మానాజ్ 570 మార్కులు, సాదియా 564 మార్కులు అదేవిధంగా రెండవ వార్డ్ రవితేజ హాస్పిటల్ సమీపంలో నివాసమున్న కుమ్మర రాము బార్య లలితమ్మ కుమార్తె మౌళిక 569 మార్కులు సాధించిన విద్యార్థినిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు గ్రంధాల శాఖ అధికారి రమేష్ నాయక్ తెలిపారు.ఆర్డిటి,ఏటీయల్ నరసింహారావు, ఉపాధ్యాయుడు జగదీష్, హెచ్ఎం సుధాకర్ రెడ్డి,వెంకటరమణ,వేణుగోపాల్రెడ్డి, బాబయ్య,గ్రంథా లయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గుప్తా, చేతన్, పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో ముందడుగు వేయాలి

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : నేడు సాంకేతికతతో సరికొత్త సేవలను ఉపయోగించడమే కాకుండా, దానివల్ల మేలు, కీడు కూడా జరుగుతున్నాయని ఆడియో తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా ప్రజలకు పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో అవగాహనతో ముందడుగు వేయాలని, 25 సంవత్సరాల క్రితమే అను పరీక్షను మనము విజయవంతంగా చేయడంతో పాటు ప్రపంచంలో కూడా గుర్తింపు పొందడం జరిగిందన్నారు. ఒకప్పుడు దేశ జనాభా 40 కోట్లు ఉండేదని నేడు 130 కోట్లకు పెరిగిన సాంకేతికత వల్ల పంటలు కూడా పండిస్తూ ఆహార భద్రతను కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. సాంకేతికతో మనము పూర్తిగా ఆధారపడటం మంచిది కాదని టెక్నాలజీని ఉపయోగించుకునే పద్ధతిలోనే మనము ఉంటే అభివృద్ధి అనేది జరుగుతుందన్నారు. సాంకేతికత అనేది వ్యక్తికి యాంత్రికంగా తయారు కావడం సరైన పద్ధతి కాదని తెలిపారు. అంతేకాకుండా డిజిటల్ పద్ధతిలో ప్రజలు నేడు ఉపయోగమును అధికంగా వినియోగించడం జరుగుతుందన్నారు. ఆనాడు రాజస్థాన్లోని ప్రోక్రాన్ లో ఆపరేషన్ శక్తి పేరిట భారత్ నిర్వహించిన అను పరీక్షలు ప్రపంచాన్ని నివరపరిచాయని తెలిపారు. సాంకేతిక వల్ల విద్యా, వైద్యం, రవాణా, సమాచార మార్పిడి, అంతరిక్ష పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో సాంకేతిక మార్పులు ప్రపంచ రూపురేఖల్ని సరవేగంగా మార్చి వేస్తున్నాయని తెలిపారు. మానవ నిత్య జీవన కార్యకలాపాలలో సౌలభ్యం పెరగడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటం జరుగుతుందన్నారు. ప్రతి మనిషి చెల్లింపుల వ్యవస్థలో ప్రస్తుతం మార్పు రావడం జరిగిందన్నారు. చేతిలో సెల్ఫోన్ ఉంటే చాలు వెంటనే నాకైతే చెల్లింపులు జరప వచ్చునని వారు తెలిపారు. ముస్ముందు ఫైవ్ జి సాంకేతికతో సరికొత్త సేవలను ప్రజలకు అందుబాటులో కు వచ్చే సూచనలు కూడా ఉన్నాయని తెలిపారు. ఉత్పత్తి సేవా రంగాలలోనూ నూతన సాంకేతిక పరిజ్ఞానం విశేషంగా ప్రభావితం చేస్తోందని వారు తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం వల్ల మనుషులు ప్రతి చిన్న పనికి టెక్నాలజీ పై ఆధారపడి, మెదడుకు శరీరానికి పని చెప్పడం మానేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానానికి తగిన పరిమితులను నిర్దేశించుకోవాలని తెలిపారు.

ఎన్టీఆర్ జయంతి చరిత్రలో నిలిచిపోవాలి

విశాలాంధ్ర - అగళి : మడకశిర పట్టణం లో ఈనెల 17న చేపట్టే ఎన్టి ఆర్ శతజయంతి ఉత్సవాలు చరిత్ర లో నిలిచిపోవాలని నియోజకవర్గ సమన్వయ కర్త తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. స్థానిక పుష్పాంజలి సినిమా టాకీస్ ఆవరణంలో గురువారం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన బుధవారం సాయంత్రం 4 నాలుగు గంటలకు మడకశిర యాదవ కళ్యాణ మంటపంలో జరగబోయే జిల్లా స్థాయి శత జయంతి ఉత్సవాలను చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా అంగరంగ వైభవంగా కనీవిని ఎరగని రీతిలో ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పదివేలు మంది తో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అగళి మండలం నుండి రెండు వేలు మంది హాజరు కావాలన్నారు. పార్టీ లో వుంటూ పదవులు అనుభవించిన వారు వైకాపా నాయకుల తో కుమ్మకై పార్టీ ప్రతిష్ట ను మంటకలుపుతున్నారని మండిపడ్డారు. మడకశిర పట్టణం లో కనివిని ఎరగని రీతిలో జయంతి ఉత్సవాలను జరపాలన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, బూత్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, ఐటీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాడు-నేడులో పురోగతి చూపించాలి

విశాలాంధ్ర - పుట్టపర్తి : నాడు- నేడు పనుల్లో పురోగతి చూపించాలని జాయింట్ కలెక్టర్ టీఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మనబడి నాడు- నేడు పనులపై జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మనబడి నాడు-నేడు కింద పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వారంరోజుల్లోపు పురోగతి చూపించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. వెనుకబడిన 10 మండలాల్లో పనులు వేగంగా జరగాలన్నారు.ఈ సమావేశంలో డిఈఓ మీనాక్షి, ప్లానింగ్ ఆఫీసర్ మదన్, ఆయా మండలాల ఎంఈఓలు గోపాల్, శ్రీధర్, సుధాకర్ నాయుడు, వేమనారాయణ, గోపాల్ నాయక్, చాముండేశ్వరి, కృష్ణానాయక్, గోపి, ఏపిఎంలు, ఫీల్డ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అందరికీ అందేలా చర్యలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి నిర్ణీత సమయంలో అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మండల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాడు నేడు పనులు, హౌసింగ్,ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని,తమ శాఖల పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు సచివాలయ సిబ్బందితో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి సతీష్ బాబు, ఏ ఈ శశి కుమార్, ఏపీఎం నాగ ముని, ఏపీఎం రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - అగళి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు నాలుగేళ్లలో సీఎం జగన్ తూచా తప్పకుండా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. గురువారం మండలంలోని పి. బ్యాడిగెర గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో అయన పాల్గొన్నారు. మడకశిర మార్కెట్ యార్డ్ అధ్యక్షులు జయరామప్ప, సింగల్ విండో అధ్యక్షులు మోతిరాం నాయక్, మండల కన్వీనర్ మహేంద్ర, ఎంపీపీ రేణుక కామరాజు, సర్పంచ్ లు కృష్ణప్ప, సన్నమ్మ రంగప్ప, సరస్వతి వెంకటస్వామి, మంజుల నటరాజ్, ఎంపీటీసీ, మంజుల సతీష్, జేసిఎస్ శివన్న, ఎంపిడిఓ నరేంద్ర కుమార్, తహసిల్దార్ జిలాని, సోషల్ మీడియా కన్వీనర్ లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు,పాలకులు నిర్లక్ష్యం వీడాలి

విశాలాంధ్ర - కదిరి : అధికారులు పాలకులు నిర్లక్ష్యం వేడి ప్రజలకు సేవ చేయాలని జనసేన, బీజేపి పార్టీ నాయకులు డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిన్నటి రోజున నిజాం వలి కాలనీలో ఇర్ఫాన్ (7) సంవత్సరాల బాలుడిపై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిందని బాలుడు ప్రాణాపాయ స్థితిలో మెరుగైన వైద్యం కోసం అనంతపురం సవేరా హాస్పిటల్ లో వైద్యం తీసుకోవడం జరుగుతోందని బాలునిపై కుక్కల దాడికి ప్రధాన కారణం అధికార పార్టీ నాయకుల ,మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. కదిరి జనసేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్,బీజేపీ పట్టణ అధ్యక్షులు నంది శెట్టి బాబు, జనసేన పార్టీ జిల్లా నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, పట్టణ అధ్యక్షులు కాయల చలపతి, సీనియర్ నాయకులు వానిల్లి అంజిబాబు,36 వార్డ్ ఇంచార్జ్ హరి బాబు,బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు నందిశెట్టి బాబు,తలుపుల గంగాధర్,మైనొద్దిన్,హరి చలపతి,జనార్ధన్, ఇలియాస్ పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం

విశాలాంధ్ర - చిలమత్తూరు : పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు మా లక్ష్యం అని కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి తెలిపారు. కరెస్పాండెంట్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో గుర్తింపు పొందిన సాయి యేసు విద్యానికేతన్ పాఠశాలలో పది రోజుల నుంచి వేసవి సెలవుల్లో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పేద బడుగు బలహీనత వర్గాలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నామన్నారు. శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న పాఠశాలలో మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్యాసంస్థ యాజమాన్యం పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు అందిస్తున్నారు. ఈ శిక్షణ అనంతరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ఉంటాయని తెలిపారు. పేద విద్యార్థుల కోసం మా వంతు సహాయం సహకారాలు అందిస్తూ పేద విద్యార్థులను ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రతి విద్యార్థికి పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరీక్షల్లో ఉన్నత స్థానాన్ని కైవసం చేసుకున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు తో పాటు బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు. ఉచిత కంప్యూటర్ శిక్షణకు మంచి స్పందన లభిస్తుంది ప్రతి విద్యార్థి ఈ శిక్షణ కోసం భారీ ఎత్తున తరలివస్తున్నారు. శిక్షణతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ కూడా అందిస్తున్నారు. శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల డైరెక్టర్ బాలాజీ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి తెలిపారు.

భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో

అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని అలాగే భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాలని గురువారం శాసనసభ్యులు మాలాగుండ్ల శంకరన్నారాయణ నికి దళిత నేతలు విన్నవించారు. ఈ అంబేద్కర్ భవన నిర్మాణం వలన దళిత విద్యార్థులు చదువు కోసం కమ్యూనిటీ వారు వారి సౌకర్యార్థం ఎంతగానో ఉపయోగపడుతుందని, వినతి పత్రం సమర్పించడం జరిగింది. శాసనసభ్యులు కూడ దళిత నాకులకు అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. శివరామకృష్ణ, వెంకటేశులులు, రామాంజనేయులు, సూరీ, రవికుమార్, సుధాకర్, కొల్లాప్ప, కదిరిప్ప, నరసింహులు, మల్లికార్జున, పోతులయ్య, దళిత నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాలుగవ రోజు శ్రీ సత్య సాయి జిల్లా ఫ్యామిలీ ఫిజీషియన్..104 ఉద్యోగస్తులు తమ సమస్యలను పరిష్కరించాలని గురువారం ఎంఎంయూ.. నోడల్ ఆఫీసర్ సాల్మాన్ వినతి పత్రాన్ని అందజేశా మనీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమేష్, సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 104 ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, 104 ను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని తెలిపారు. పిఎఫ్ అండ్ ఈ ఎస్ ఐ సక్రమంగా అమలు చేయాలని, బఫ్ఫర్స్ ట్రావెలింగ్ అలవెన్స్ ఇవ్వాలని, బదిలీల సౌకర్యం కల్పించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉద్యోగులు యాజమాన్య ప్రతినిధులతో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సింహ, ప్రవీణ్, 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గంలో కరోనా తో మృతి చెందిన వారికి సంబంధించి గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితుల కుటుంబాలకు రూ.1 లక్ష చెప్పున 11మంది బాధితులకు రూ.11 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, బాధిత కుటుంబాల వారు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా భజన కార్యక్రమాలు

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని ఎర్రికేపురం నందుగల వీరబ్రహ్మం గుడి యందు గురువారం నక్కల వెంకటేశులు ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకున్నారు. పూజారి కృష్ణ చారి వీర బ్రహ్మం విగ్రహానికి చక్కగా అలంకరించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం నక్కల వెంకటేశులు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన తిరుమలలో అన్నమయ్య జయంతి కార్యక్రమం నిర్వహించబడునని, ఈ కార్యక్రమానికి భజన బృందం వారిని తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. అందుకొరకే ప్రతిరోజు భజన అభ్యాసాలను నిర్వహి స్తున్నామన్నారు. అన్నమయ్య సంకీర్తన,భజనకు ఏర్పాట్లను చేసామని తెలిపారు. తిరుమలకు మూడు భజన బృందాలు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, సూరి, రంగాచార్యులు, మహిళా భజన బృందం భాగ్యమ్మ, నాగమణి ,సరోజమ్మ, అనసూయమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన డిఎస్పీగా శ్రీనివాసులు

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : కొన్ని నెలలుగా ధర్మారంలో డీఎస్పీ పోస్టు

ఖాళీగా ఉండటంతో, ఎట్టకేలకు పోలీస్ ఉన్నతాధికారులు నూతన డిఎస్పీగా శ్రీనివాసులు ధర్మవరంకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా గురువారం నూతన డిఎస్పీగా శ్రీనివాసులు డిఎస్పి కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ రమాకాంత్ విఆర్ కు వెళ్లి అక్కడి నుండి కడప దిశా డిఎస్పీగా బదిలీపై వెళ్లడం జరిగింది. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తారని డివిజన్ పరిధిలోని 11 పోలీస్ స్టేషన్లలో గల పెండింగ్ కేసులపై నిఘా ఉంచి పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘావుంచి, శాంతి భద్రతలను కాపాడటం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల వారికి చట్టం ప్రకారం న్యాయం చేస్తానని తెలిపారు. డివిజన్ పరిధిలోని పోలీసుల సమస్యలను కూడా తెలుసుకొని పరిష్కరించే దిశగా తాను కృషి చేస్తానని తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలోని సీఐలు ఎస్సైలు సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు అందజేశారు.

వివాహానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కొత్తచెరువు : కొత్తచెరువు బీసీ కాలనీకి చెందిన టిడిపి నాయకుడు పెద్దన్న కుమార్తె వివాహానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్రెడ్డి వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు,టిడిపి నాయకులు సురేష్, సుబ్రహ్మణ్యం, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

డీకే బాబుకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-తలుపుల: మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు అధిక శాతం మంది ఉత్తీర్ణులు కావడం రెండు జిల్లాలలో ఫస్ట్ రావడం తో కేక్ కట్ చేసే సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి సేవాదళ్ జోనల్ ఇంచార్జ్ డీకే బాబు హాజరయ్యారు. తలుపుల మండలంలో ఉన్నటువంటి పదో తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు కట్టి వారిని ప్రోత్సహించినందుకుగాను విద్యార్థులు ఉపాధ్యాయులు డీకే బాబు సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు సురేష్ బాబు, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.